మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

ప్యాలెస్ ల పేరుతో వైయస్ జగన్ పై చంద్రబాబు దుష్ప్రచారం







అమరావతిలో చంద్రబాబు నిర్మిస్తున్న ప్యాలెస్





ఉండవల్లిలో కృష్ణానది కరకట్ట వెంట చంద్రబాబు నివాసం ఉంటున్న అక్రమ భవనం





కుప్పంలో చంద్రబాబు నివాసం





హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు ప్యాలెస్



స్వగ్రామమైన నారావారిపల్లెలోని నివాసం



హైదరాబాద్‌లో అత్యంత సంపన్నులు నివాసం ఉండే హైటెక్ సిటీ, కొండాపూర్ ప్రాంతంలో చంద్రబాబు ఫాం హౌస్‌లోని ముందు భాగం

యలహంకలో వైయస్ జగన్ నివాసం పై చంద్రబాబు, టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు పోస్టులు

చంద్రబాబు పూరి గుడిసెల్లో నివశిస్తున్నట్లు.. వైయస్ జగన్ ప్యాలెస్ లో ఉంటున్నట్లు సోషల్ మీడియాలో నీచంగా పోస్టులు పెట్టిస్తున్నారు.

అద్దాల మేడల్లో ఉంటూ అవతలి వారిపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. తాను 5.16 ఎకరాల్లో రాజభవనం కట్టుకుంటూ పేదవాడిననే జబ్బలు ఇస్తుంటారు.

చంద్రబాబు ప్రస్తుతం అమరావతిలో తన అవినీతి సొమ్ముతో భూమిని కొనుగోలు చేసి..అందులో అత్యంత విలాసవంతమైన రాజమహల్ నిర్మిస్తున్నారు.

అమరావతి నడిబొడ్డున వెలగపూడిలో సర్వే నంబర్ 111, 112, 113, 122, 150, 152, 239లలోని 5.16 ఎకరాలను (25 వేల చదరపు గజాలు) చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేశ్ భార్య నారా బ్రాహ్మణి పేరుతో రూ.18.75 కోట్లకు కొనుగోలు చేశారు. అంటే గజం రూ.7,500 చొప్పున భరీదు చేశారు.

కాగా, చంద్రబాబు అమరావతి ప్రాంతంలో చదరపు గజం రూ.60 వేలు పలుకుతోందని చెబుతుంటారు. ఈ ప్రకారం చూస్తే నాలుగు వైపులా రోడ్డు ఉన్న వెలగపూడిలోని స్థలం విలువ సుమారు రూ.150 కోట్ల వరకు ఉంటుంది.

చంద్రబాబుకు ఇప్పటికే హైదరాబాద్‌లో అత్యంత సంపన్నులు ఉండే జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో రూ.వందల కోట్లతో నిర్మించిన భారీ ప్యాలెస్ ఉంది. దీనిని పక్కనున్న భవనాలు, స్థలాలు కొనేసి సువిశాల విస్తీర్ణంలో నిర్మించడం గమనార్హం. 2014–19 మధ్య అధికారంలో ఉండగా దీని నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించారు. 2019 ఎన్నికలకు ముందు గృహ ప్రవేశం చేశారు.

అంతకుముందే జూబ్లీహిల్స్‌లో చంద్రబాబుకు సువిశాల విస్తీర్ణంలో ప్యాలెస్ ఉండేది. దానిని కూల్చివేసి.. అధునాతన సాంకేతికత, అత్యాధునిక హంగులతో రాజభవనం నిర్మించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అత్యంత ఖరీదైన ఉపకరణాలను దిగుమతి చేసుకుని నిర్మాణంలో వినియోగించారు.

ఇక ఉండవల్లిలో కృష్ణా నదీ గర్భంలో చంద్రబాబు నివాసం ఉంటున్న ప్యాలెస్ ఆయన జినామీ వింగమనేని రమేష్ బి. 2015 నుంచి ఇందులో చంద్రబాబు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.

ఇవి కాక చంద్రబాబు కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం శివపురంలో రెండెకరాల్లో మరో ప్యాలెస్ కట్టుకున్నారు. 2025 మేలో గృహప్రవేశం కూడా చేశారు.